ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 31 డిసెంబరు , 2025 | పేజీలు : 06

# పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ అండ



**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ంనుండి మంజూరు అయిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 407 మంది లబ్దిదారులకు రూ. 4కోట్ల7లక్షల6వేల512 విలువగల చెక్కులను లబ్దిదారులకు ఎంఎల్ఏ బాలునాయక్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచిన కేంద్రం సిసిఐ నిబంధనలు

## కిసాన్ కపాస్‌తో రైతులకు తీవ్ర నష్టం : తూం బుచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/డిండి :** కిసాన్ కపాస్ యాప్‌తో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని కేంద్ర ప్రభుత్వం సిసిఐ అనాలోచిత నిర్ణయాలు, రైతు వ్యతిరేక నిబంధనలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ పత్తిరైతుల పంటను సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మిల్లుల్లో అమ్ముకోవాలంటే కిసాన్ కపాస్ యాప్ రైతుల పట్ల శాపంగా మారిందని అన్నారు. రైతుల వివరాలు నమోదు చేసుకోవాలంటే పత్తి పండించిన రైతులు తమపత్తిని సిసిఐ కేంద్రాల్లో అమ్మాలంటే ముందుగా రైతులు వ్యక్తిగతంగా కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌ను ప్లేస్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకొని అనంతరం స్లాట్ బుక్ చేసుకొని మిల్లులకు పత్తిని తీసుకుపోవాలనే నిబంధనల వల్ల రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోలేని పరిస్థితి నెలకొందని, ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేని వారు నెంబర్ అప్డేట్ కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలంటే అవగాహన లేని రైతులు తమ పంటను మిల్లులకు తీసుకెళ్లి నిబంధనల మూలంగా మరల వెనుదిరిగే పరిస్థితి ఎదుర్కొని దళారులకి అమ్ముకున్నారని అన్నారు. రైతులు దాదాపు నిరక్షరాస్యులని అందులో మొబైల్ సైతం ఉండదని అలాంటప్పుడు ఇలాంటి నిబంధనలతో రైతులకు ఎం ఉపయోగమో కేంద్ర ప్రభుత్వం సిసిఐ అధికారులు ఆలోచించాలని అన్నారు. కపాస్ యాప్‌తో సంబంధం లేకుండా నేరుగా మిల్లర్లు కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగం ఉండేదని సిసిఐ నిబంధనలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. దళారీలు మాత్రం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన పత్తిని మళ్లీ సిసిఐ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో కమిషన్‌లు దండుకొని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తున్న విధానం సరికాదని అన్నారు. ప్రభుత్వం నిబంధనలు రైతులకు ఉపయోగపడాలి తప్ప దళారులకి ఉపయోగపడేలా ఉండొద్దని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సిసిఐ విధానాలను మార్చుకొని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అధికారులు నిబంధనలు సడలించి రైతులకు శాపంగా మారిన కపాస్ కిసాన్ యాప్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

**రైతులకు శాపంగా నిబంధనలు...**

ఇప్పటికే వర్షాలకు పంట నష్టపోయామని, ఉన్న పత్తిని సైతం అమ్ముకోవాలని సిసిఐ అధికారులు కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో సిసిఐ మిల్లుల్లో పత్తిని అమ్ముకోలేక మళ్ళీ దళారులనే ఆశ్రయించే విధంగా నిబంధనలు రైతుల పాలిట శాపంగా ఉన్నాయని రైతు వడ్లకొండ జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టిఈ పోల్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం జిల్లావ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. వైష్ణవ దేవాలయాల్లో ఈ వేడుకలు జరిగాయి. దీనిని పురస్కరించుకొని ఆయా దేవాలయాల పాలకవర్గ సభ్యులు రంగు రంగుల విద్యుత్ దీపాలతో, తీరొక్క పూలతో ఏడు వైకుంఠ ద్వారాలను ఏర్పాటు చేసి శ్రీపద్మనాభ స్వామి, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, శ్రీరాములు, శ్రీలక్ష్మి నృసింహ స్వామి వారుల ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులకు ఉత్తర ముఖ ద్వారా దర్శన భాగ్యం కలిగించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన వేడుకలకు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా ఎస్పి కె నరసింహ, మున్సిపల్ కమీషనర్ హనుమంతరెడ్డిలతోపాటు పలువురు హాజరై స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు వారిని ఘనంగా సత్కరించారు. హుజూర్‌నగర్ నియోజక వర్గంలోని మట్టపల్లి లక్ష్మి నృసింహ స్వామి, అర్వపల్లి యోగానంద లక్ష్మి నృసింహ స్వామి, ఉండ్రుగొండ లక్ష్మి నృసింహ స్వామి, బరాఖత్‌గూడెం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాలతోపాటు కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపల్ కేంద్రాలలోని పలు దేవాలయాలలో ఈ వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆయా దేవాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి పొద్దుపోయేంత వరకు భక్తులు ఉత్తర ముఖం ద్వారా స్వామి వారిని దర్శించుకునేందుకు బారులుతీరి కనిపించారు. స్వామి వారికి మొక్కులు చెల్లించుకొని తమకు రాబోయే నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని వేడుకున్నారు.





## కలియుగ వైకుంఠ పురి... స్వర్ణగిరి

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రముఖ వైష్ణవ క్షేత్రం స్వర్ణగిరిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంబరాన్నంటాయి. మంగళవారం తెల్లవారు జామున 3.00 గంటలకు సుప్రభాతంతో శ్రీ వారిని నిద్ర మేల్కొలిపి నిత్యారాధనలు పూర్తి చేశారు. అనంతరం స్వామి వారిని గరుడవాహనం మీద వేంచేపు చేసి ఆలయ ప్రదక్షిణంగా ఉత్తర ద్వారం వద్ద కొలువుదీర్చారు. వైకుంఠ ద్వారమునకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం ద్వారా భక్తులు ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. విశేష పుష్పాలంకరణతో విద్యుత్ దీపకాంతులతో దేదీప్యంగా వెలుగొందుతున్న స్వర్ణగిరి క్షేత్రాన్ని దర్శించుకొని లక్షలాది భక్తులు తన్మయత్వం పొందారు.



# నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బదిలీ

## నూతన జిల్లా కలెక్టర్‌గా చంద్రశేఖర్ బడుగు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జిల్లా కలెక్టర్ బదిలీలో భాగంగా నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ఇలా త్రిపాఠి నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ కావడం జరిగింది. ఆమె స్థానంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పని చేస్తున్న బడుగు చంద్రశేఖర్ నల్లగొండ కలెక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.





## పశుగ్రాసం అందజేత

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మట్టపల్లి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానంలోని రాజ్యలక్ష్మి గోశాలలోని గోవులకు పశుగ్రాసం లేక ఆకలితో అలమటిస్తున్న విషయం తెలుసుకున్న మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువ రైతు రేవూరి సాయికిరణ్, రేవూరి గోపాల్ లు మంగళవారం ట్రాక్టర్‌లో పశుగ్రాసంను తీసుకెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలలోని గోవులు పశుగ్రాసం లేక ఇబ్బంది పడుతున్నాయని తెలిసి దాదాపు 10వేల రూపాయల విలువ గల గడ్డిని అప్పగించామన్నారు. ఎవరైనా దాతలు ఉంటే పశుగ్రాసంను గోశాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి ఉపేందర్‌రెడ్డి, పందిరి వెంకటరెడ్డి, రేవూరి వెంకటేశ్వర్లు, పందిరి రఘు, వెంకటరెడ్డి, నవీన్, వెంకన్న, రంజాన్ పాల్గొన్నారు.

## భూక్య సోమిలి మృతి బాధాకరం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని సీత్లా తండా గ్రామానికి చెందిన భూక్య సోమిలి మృతి బాధకరమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం సోమిలి మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణా, మాజీ వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, బచ్చల కూరశ్రీను, ఆరె వెంకటరెడ్డి, గుగులోతు జమ్ము, మక్కా నాయక్, గుగులోతు బాబునాయక్, కృష్ణారెడ్డి, కనకాల్‌రెడ్డి, రంగారెడ్డి, నట్టె సత్యనారాయణ, బండ్ల వెంకటరెడ్డి, చెన్ను, శంకర్ పాల్గొన్నారు.

## నందిపాటి లచ్చయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఎర్రజెండా కోసం చివరిదాక పోరాడిన వ్యక్తి నందిపాటి లచ్చయ్య అని సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకుబ్ అన్నారు. మంగళవారం నందిపాటి లచ్చయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నందిపాటి మట్టయ్య, మాజీ సర్పంచ్ నందిపాటి సైదులు, శ్రీనివాస్, బత్తిని రాములు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి ఓ వరం

**ప్రజాపక్షం/నకిరేకల్** : ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఅన్నారు.మంగళవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన31మందిలబ్ధిదారులకు రూ.9 లక్షల 67 వేల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నాయకులు బోళ్ల వెంకటరెడ్డి,కాటం వెంకటేశం,గంగాధర పద్మ,వివిధ మండల్లాల నాయకులు పాల్గొన్నారు.



# వృత్తి విద్యాకోర్సులకు అధిక ప్రాధాన్యత

**ప్రజాపక్షం/మునగాల:** వృత్తి విద్యాకోర్సులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భానునాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇందిరనగర్ గ్రామంలో గల సోలార్ పవర్ ప్లాంట్‌ను సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, ఒకేషనల్ విద్యార్థులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేషనల్ విభాగంలో చదువుతున్న ఎలక్ట్రికల్ టెక్నిషియన్, ఆటోమొబైల్, ప్రధమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చదువుతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శిక్షణ పొందుతున్నారని అన్నారు. తరగతిలో నేర్చుకున్న విద్య బోధన కంటే క్షేత్రస్థాయి పర్యటనలో పలు అంశాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ అదేశాల మేరకు నవంబర్, డిసెంబర్ లో ఆయా కోర్సులకు సంబంధించిన పలు విభాగాల్లో క్షేత్రస్థాయిలో శిక్షణ



పొందాలని అన్నారు. విద్యార్థులు సోలార్ పవర్ ప్లాంట్‌పై పూర్తిస్థాయి అవగాహన నేర్చుకోవడం జరుగుతుందని, ఒకేషనల్ కోర్సుల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. లలిత సైదులు, చైతన్య, డాక్టర్ ఒగ్గు సతీష్, సోలార నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిమ్మ చీకట్లో బాబునగర్ ప్రధాన రహదారి



**ప్రజాపక్షం/కోదాడ:** 65వ నెంబర్ జాతీయ రహదారి నుండి బాబునగర్ వెళ్లే ప్రధాన రహదారిపై గత మూడు నెలల నుండి ఎల్ఇడి లైట్లు వెలగక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతి రోజు సైకిలింగ్‌కు వెళ్లే ఓ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సంగమేశ్వర ప్రసాద్ మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. అక్టోబర్ నెలలో తాను ఈ విషయమై మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసినా ఫలితం లేదని, రెండు రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ వేసేందుకు నిర్ణయించినప్పటికీ ఇప్పటి వరకు ఆ పని జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి గుండా నిత్యం వందలాది ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తుంటారని ఈ పరిస్థితిలో రాత్రిపూట ఎదురుగా ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. ఇక తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారికి ఇబ్బందిగా మారిందని, తక్షణమే విద్యుత్ లైట్లను అమర్చి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు.

# ముక్కోటి ఏకాదశికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు





**ప్రజాపక్షం/మునగాల:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని బరాఖత్‌గూడెంలో ఎంతో చరిత్ర గల శ్రీవేంకటేశ్వరస్వామి వారు స్వయంభుగా ఉత్తరముఖంగా ఉండటంతో మంగళవారం తెల్లవారుజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపారు. దీంతో వేలాది మంది భక్తులు ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దేవాలయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ కమిటి చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాసరావు, డైరెక్టర్లు ఇనుగుర్తి వీరచారి, తులసి, గోవింద రామారావు, వెంకటరమణ, వట్టె సైదులు ల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా గురవయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దేవాలయం వద్ద పోలీస్ పటిష్ట బందోబస్తు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మునగాల సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నడిగూడెం ఎస్ఐ అజయ్‌కమార్, మోతె ఎస్ఐ అజయ్ ల ఆధ్వర్యంలో 30 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి వాహనాలు ఇబ్బందులు కలగకుండా జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, క్యూలైన్, భక్తుల దర్శనం వద్ద పోలీసులు పటిష్టంగా పనిచేశారు.

## ఎల్‌ఒసి అందజేత

**ప్రజాపక్షం/మునుగోడు**: మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన నడింపల్లి శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆపరేషన్ కి కావాల్సిన 250000 రూపాయల ఎల్ ఓసి సీఎం సహాయనిధి ని మంజూరు చేయించారు. అట్టి మంజూరు అయినా చెక్కుని మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులు శ్రీను కు అందజేశారు ఈ సందర్భంగ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి గారికి రుణపడి ఉంటామని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి, జిట్టగోని



యాదయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి,మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, పందుల నరసింహ,మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్,పందుల మల్లేష్ పాల్గొన్నారు.



## బాంబ్ స్క్వాడ్ విస్తృతస్థాయిలో తనిఖీలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. నూతన సంవత్సరం, ముక్కోటి ఏకాదశి పండుగల సందర్భంగా మంగళవారం బాంబ్ స్క్వాడ్ బృందం వారు విస్తృతస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అదేశాల మేరకు కోదాడ ఆర్ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రజలు రద్దీగా సంచరించే ప్రాంతాలను గుర్తించి అనుమానస్పద వస్తువులు, ప్యాకెట్లు, వాహనాలను పరిశీలించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగానే ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని, పోలీస్ శాఖ 24 గంటలు అప్రమత్తంగా ఉంటుందని, అనుమానస్పద వ్యక్తులు, లేదా వస్తువు లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలి

## విద్యాభివృద్ధికి ఎన్ఆర్ఎస్ అకాడమీ కృషి



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సు కీలకమని, ఆ సమయంలో విద్యార్థులు పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించి వారి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఎన్ఆర్ఎస్ ఐటి అకాడమి, మెడికల్ అకాడమి 3వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం నూతనంగా స్థాపించే ఎన్ఆర్ఎస్ స్కూల్ లోగో లను లక్ష్మి నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమి అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్‌రెడ్డి, డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఎవో లు మౌనిక, మల్లిఖార్జున్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 2 నుండి సిపిఐ(ఎం) పోరుబాట


**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 2 నుండి 6 వరకు సిపిఎం పోరుబాట నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సిపిఎం పార్టీ వన్ టౌన్, టు టౌన్, త్రిటౌన్ బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 7న సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోట గోపి, మట్టిపెల్లి సైదులు, ఎల్గూరి గోవింద్, మేకనబోయిన శేఖర్ పాల్గొన్నారు.

## హద్దులు దాటితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** డిసెంబర్ 31, న్యూ ఇయర్ వేడుకల్లో ఎవరైన హద్దులు దాటి ప్రవర్తించినట్లయితే చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అజ్మీరా రమేష్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంగళవారం సాయంత్రం నుండే మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను చేపట్టారు. వాహనాలు నడిపే పలువురిని బ్రిత్ ఎనలైజర్‌తో చెక్ చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే పలువురిపై కేసులు నమోదు చేశారు. ఒక్క రోజు ఆనందం కోసం జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** బీసీలకు స్థానిక సంస్థలైన మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి యాదగిరిగుట్ట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం కోటా దక్కేలా ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పేరబోయిన మహేందర్, కల్లేపల్లి మహేందర్, బబ్బురి శ్రీధర్, పేరబోయిన పెంటయ్య, పాకాలపాటి రాజు, అనంతుల నరసింహ, ఆరె స్వామి, దండ్ల వెంకటయ్య, పంజాల అనిల్ కుమార్, శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఫుల్ వీల్స్ పై చర్యలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ధర్మారం లక్ష్మీ దేవికాల్వ గ్రామాల మధ్యలో ట్రాక్టర్ ఫుల్ వీల్స్ తిరిగి రోడ్లు పాడౌతుందని మంగళవారం లక్ష్మీ దేవికాల్వ గ్రామ యువకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రోడ్లు కోట్లు వెచ్చించి ప్రభుత్వం వేస్తే ఒక్క సంవత్సరంలో పొలాలు దున్నకాలకు ట్రాక్టర్లు ఫుల్ వీల్స్‌తో ఆర్ అండ్ బి రోడ్డు పై తిరిగి రోడ్డు ధ్వంసం అవుతుందని ప్రజలకు ప్రభుత్వంకు భారీ నష్టం జరుగుతుందని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ట్రాక్టర్ యజమానులకు, రైతులకు అవగాహన కల్పించాలని రోడ్డు పై ఫుల్ వీల్స్‌తో తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో పనుమటి సుదీర్ కుమార్, బండి సతీష్ ఉన్నారు.

## నేడే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ సంస్మరణ సభ

**ప్రజాపక్షం/వలిగొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకుడు జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ సంస్మరణ సభ బుధవారం వేములకొండలో మత్స్యాద్రి ఫంక్షన్ హాల్‌లో సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు వలిగొండ పట్టణ శాఖ దర్శి సల్వాద్రి రవీందర్ తెలిపారు. సంస్మరణ సభకు రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యుడు కునమనేని శాంబశివరావు, జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగోని సత్యనారాయణ, చౌడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గం కౌన్సిల్ జిల్లా కౌన్సిల్ పార్టీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని మండల సిపిఐ శ్రేణులు నాయకత్వం కార్యకర్తలు అందరూ రావాలని కోరారు.

## రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి జానకిరాములు తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని మన గ్రోమోర్ దుకాణంలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతులు ఆన్‌డ్రాయిడ్ మొబైల్‌లో బుకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేసి, ఓటిపిని ఎంటర్ చేసిన తర్వాత రైతు పట్టాపాస్ పుస్తకం నెంబర్‌ను ఎంటర్ చేసి కావాల్సిన యూరియాను బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. యూరియా బుకింగ్‌లో సమస్యలు ఉన్నట్లయితే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. అక్కడే ఉన్న కొంత మంది రైతులతో ఫోన్ ద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి, యూరియాను సులభంగా బుకింగ్ చేయించారు.



# రైతుల కష్టాలు తీర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని మానవత్ తండా గ్రామంలో రూ. 2కోట్ల 3లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణానికి మంగళవారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యచరణ చేపడుతుందని తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమన్వయం చేస్తూ తెలంగాణను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. పోలేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని ఎంఎల్‌ఏ బాలునాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఈ బాల్యా, ఏడి సైదులు, నాగేశ్వరావు, దీప్తి, ఏఈ వసంత్, లక్ష్మీ నారాయణ, సర్పంచ్ కవిత, మాజీ ఎంపిపి గోవింద్, భవాని పవన్‌కుమార్, బిక్కు, బుజ్జి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హరికృష్ణ, మండల అధ్యక్షులు సాయిరాథోడ్ పాల్గొన్నారు.

# బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకురావద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నా కోసం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ హనుమంత రావు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగపడుతాయని, చలికాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

**గురువారం గ్రీవెన్స్, ఉద్యోగవాణి రద్దు**

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. 01.01.2026న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ఇతర ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి రావడం జరుగుతుందని కావున గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడొక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి గురువారం ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రావద్దని తెలిపారు.

## వీధి కుక్కల పట్టివేత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామంలోని హైదరాబాద్ రోడ్డులోని 13వ వార్డు అంబేద్కర్ నగర్‌లో వీధి కుక్కల బెడద గత కొంత కాలం నుండి తీవ్రంగా ఉంది. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన 13వ వార్డు మెంబర్ పర్వతం కొండల్ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి సహాయంతో వీధి కుక్కలను పట్టేవారిని పిలిపించి సుమారు 40 కుక్కలను పట్టించి, సుదూర అడవి ప్రాంతాలకు పంపించినట్లు తెలిపారు. వీధి కుక్కల బెడద తగ్గడంతో వార్డు ప్రజలు సర్పంచ్ యుగేందర్‌రెడ్డి, వార్డు మెంబర్ పర్వతం కొండల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.






## ఉత్తమ కార్యదర్శికి సన్మానం

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికైన మండలంలోని బొంగోనిచెరువు గ్రామ కార్యదర్శి తాటికొండ లింగస్వామిని మంగళవారం గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు సన్మానించారు. గ్రామానికి ఉత్తమ సేవలు అందిస్తున్న ఆయనకు వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. అభినందించిన వారిలో సర్పంచ్ ఆశయ్య, ఉప సర్పంచ్ సాయి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, గ్రామ ప్రముఖులు మహేందర్‌రెడ్డి, తీగల శ్రీధర్‌రెడ్డి, బందారు రాఘవరెడ్డి, గుణమాల భిక్షపతి, అశోక్‌రెడ్డి, కట్ట సత్యనారాయణ, సామ వెంకట్‌రెడ్డి, యనమల్ల శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## అమ్మవారికి వీరేశం ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మంగళవారం సందర్శించారు. వైకుంఠ ఏకదశిని పురస్కరించుకుని ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలలో పాల్గొని నకిరేకల్ నియోజకవర్గానికి వెలుతూ మార్గ మధ్యలో గల ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు ఎంఎల్‌ఏను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాసు, జడల చిన్నమల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, కాటం వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ పాల్గొన్నారు.

## గణిత పోటీలలో దీపక్ ప్రతిభ



**ప్రజాపక్షం/చిట్యాల:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా దశరథ ఫౌండేషన్ వారి సహకారంతో తెలంగాణ మ్యాథమెటిక్ ఫౌండేషన్ జిల్లా శాఖ వారు నిర్వహించిన గణిత ప్రతిభా పోటీ పరీక్షలలో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి దీపక్ రెడ్డి చక్కని ప్రతిభ చూపి నల్లగొండ డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రతిభా పోటీలకు ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి చేతుల మీదుగా నగదు బహుమతి, మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. దీపక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల ఎంఈఓ పి సైదానాయక్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా చక్కని ప్రతిభను కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.

## జీవాలలో నట్టల నివారణకు మందులు



**ప్రజాపక్షం/చిట్యాల:** మేకలు, గొర్రెలలో నట్టలను నివారించేందుకు రైతులు తప్పని సరిగా మందులను వాడాలని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ సూచించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట నట్టల నివారణ మందుల కార్యక్రమ రాష్ట్ర పర్యవేక్షణ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, మండల పశువైద్యాధికారి అమరేందర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, గ్రామ ప్రముఖులు సాగర్ల భిక్షం, బొడ్డు శ్రీను, సాగర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/చిట్యాల:** జనవరి 3 నుండి 5వ తేదీ వరకు శంషాబాద్‌లో జరిగే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 44వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పరిషత్ ఎంజి యూనివర్సిటి ఉపాధ్యక్షులు కొంపెల్లి సూర్య విద్యార్థులను కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో మంగళవారం రోజున మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరి గణేష్, పనీంద్ర, మంజునాథ్, సందీప్, ముజాయుద్దీన్, అరవింద్ పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశికి పులకించిన భక్తజనం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం కనుముకుల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం దేవాలయ నిర్మాణ కర్త చైర్మన్ మాజీ జడ్పీటిసి కోట మల్లారెడ్డి పుష్పలతా ఆధ్వర్యంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులను తరింపజేశారు. కనుముకుల ఆలయ ఫౌండర్, చైర్మన్ మాజీ జడ్పిటిసి కోట మల్లారెడ్డి పుష్పలత, కోట అభిలాష, బాంధవ్య మాజీ పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రధానార్చకులు చిలకమర్రి వంశీ క్రిమాచార్యులు, ఆయా దేవాల యాల చైర్మన్లు ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## సూరయ్య మృతి పట్ల సంతాపం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మున్సిపాలిటీ పరిధిలో బాబు సాహెబ్ గూడెంలో గాదగోని సూరయ్య అనారోగ్యంతో సోమవారం మరణించారు. నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితశ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి,కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి పూలమాలవేసి,వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మునగాల:** ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు వెంకటేశ్వరస్వామిని మంగళవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బరాఖత్‌గూడెం గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్యతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి కటాక్షంతో మండల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి వారు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్‌బాబు, వార్డు మెంబర్లు వట్టె లింగరాజు, రమనబోయిన రమేష్, మాజీ సర్పంచ్ కొప్పుల వీరమ్మ, ఎస్‌కె రంజాన్, ఎల్. గోపయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**ప్రజాపక్షం/గుండాల;** నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గుండాల మండల ఎస్‌ఐ తేజం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో మద్యం సేవించి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని, డిజేలతో డ్యాన్స్‌లు, ఆకతాయి చేష్టలు, రోడ్లపై కేకులు కట్ చేయడాలు వంటివి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎంతటివారైన శిక్షించబడారని ఆయన హెచ్చరించారు.

## హెచ్‌ఐవి నివారణే లక్ష్యంగా చైతన్యం కలిగి ఉండాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** యువత ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌ఐవి నివారణే లక్ష్యంగా చైతన్యం కలిగి ఉండాలని నేషనల్ యూత్ అవార్డ్ గ్రహీత డాక్టర్ ఆకుల మధు అన్నారు.ఎంజియూనివర్సిటీ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్, సోసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఎన్‌జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన వన్‌డే రెడ్ రిబ్బన్ క్లబ్ పీర్ లీడర్స్ కన్వెన్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా మధు మాట్లాడుతూ హెచ్‌ఐవి,ఎయిడ్స్ అవగాహన యువత పాత్ర,ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. యన్‌యస్‌యస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మరొక రిసోర్స్ పర్సన్ భవాని మాట్లాడుతూ హెచ్ ఐ వి బాధితులకు ఆసరాగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసికో ఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి కుమార్, లింగ స్వామి,రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ గంజి భాగ్య లక్ష్మి,యన్ కోటయ్య,వెంకట్ రెడ్డి, అదే మల్లేశం, కంబాల పల్లి శివరాణి,మంద సావిత్రి, చైతన్య సుధ, పుష్పలత,బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ బార్ కౌన్సిల్ ఎలక్షన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హైకోర్టు న్యాయవాది, కౌన్సిల్ అభ్యర్థి ఎంఏకే.ముఖిద్ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు నేతి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖిద్ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బార్ కౌన్సిల్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే న్యాయవాదుల సమస్యలపై పోరాడి వాటిని సాధిస్తానని న్యాయవాదులకు భరోసా ఇచ్చారు. మొదటి నుంచి అందరికి ఆప్తుడుగా, స్థానికుడిగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, గుర్రం రామకృష్ణారెడ్డి, సకినాల వేలాద్రి, గొడ్డటి సాయికుమార్‌యాదవ్, ఏచూరి శ్రీనివాస్, సుదర్శనం రాంబాబు, పవన్‌కుమార్, పద్మయ్య, రాయారపు భాస్కర్, కొంక వెంకన్న, డి.శ్రీనివాసచారి, కందిబండ శ్రీనివాస్, ప్రభాకర్, ఇబ్రహీం, ఇక్బాల్, నుస్రత్, అంజద, తాజుద్దీన్, చంద్రశేఖర్‌రెడ్డి, మాతంగి సైదులు, మహంకాళి రాజేష్, వెంగళరావు పాల్గొన్నారు.

## పరిశుభ్రత వారోత్సవాలు మండల పరిషత్ కార్యాలయంలో



**ప్రజాపక్షం/వలిగొండ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశుభ్రత వారోత్సవాలు సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పరిధిలో పారిశుద్ధ్యం పరిశుభ్రత నిర్వహణపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం చెత్త మొక్కలు మరియు వ్యర్థాలు తొలగింపు రోడ్లు శుభ్రత చెత్త సేకరణ మురుగు కాలువ పరిశుభ్రత పనులు ప్రభుత్వ భవనాల పరిశుభ్రత నిర్వహణ ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల నిర్వహణ నీటి పైప్ లైన్ అనుమతులపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే గ్రామ అభివృద్ధి పనులు పురోగతిని సమీక్షించేందుకు ప్రజాప్రతినిధులు ప్రతి వారం సమావేశాలు వారంలో చేపట్టిన పనులపై చర్చించారని అధికారుల ద్వారా సూచనలు ఇవ్వబడ్డాయి. గ్రామాలను పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో జలంధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్, ఎంపీఓ సయ్యద్, అజ్జుమాన్ భాను, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష గోడ పత్రికను ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వివిధ తరగతుల్లో ప్రవేశానికై ఫిబ్రవరి 22,2026 న నిర్వహించనున్న ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్షకు జిల్లాలో అర్హత ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు.మంగళవారం ఆయన తన ఛాంబర్ లో ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష టీజీ సెట్ 2026 పై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్,బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికై, అదేవిధంగా 6 నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో అడ్మిషన్ల కై ,మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్( బాలురు,బాలిక) పాఠశాలలో 5 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ప్రవేశం కొరకై, జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ (బాలికలు) పాఠశాల, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ (బాలు) పాఠశాలలో ప్రవేశాని కై ఫిబ్రవరి 22,2026 న ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి ఈనెల 11 నుండి ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయని, జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు .ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు తో పాటు,100 రూపాయల ఫీజును చెల్లించాలని,జిల్లాలోని ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్,సాంఘిక సంక్షేమ డిడి శశికళ,ఆర్‌సిఓలు ఉన్నారు




## విద్యార్థులకు షూలు పంపిణీ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న తన కుమార్తె జన్మదినం సందర్భంగా షూలను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని, క్రమశిక్షణతో, నిరంతరం కృషి చేస్తూ ఇష్ట పడి చదువుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూలను పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాము, ఎంఈవో అగ్గిరాములు, ఉప సర్పంచ్ రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ రజిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్రం కుట్రలు చేసిందన్నారు. కార్మికుల సంక్షేమం ఈ చట్టాలతో తూట్లు పొడుస్తుందని అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కల సాధనకు, కొత్త చట్టాలను రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, బీఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతకు ప్రతిభ పరీక్షలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతిభ పరీక్షలు దోహదపడుతాయని దశరథ మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్‌లు అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం గణితఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితంపై ఆసక్తి పెంచుకుంటే జీవితంలో ఎదురయ్యే సమస్యలను సలువుగా పరిష్కరించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.కృష్ణకాంత్, పరమేష్, పులి కృష్ణమూర్తి, ప్రశాంతి, వెంకన్న, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి బాటలు వేస్తా




**ప్రజాపక్షం/మోతె :** గ్రామాభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తుమ్మగూడెం గ్రామ సర్పంచ్ కుక్క ధనమ్మ భిక్షం అన్నారు. గ్రామంలో వీధి దీపాలు వేయడం మురుగు కాల్వలు నిర్మించడం, త్రాగునీటి సమస్యలేకుండా చేయడం, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు ఇప్పించే ప్రయత్నం చేస్తానన్నారు. గ్రామానికి ఖమ్మం నుంచి తుమ్మగూడెం వరకు ఆర్‌టిసి బస్సును రప్పించే విధంగా రహదారి నిర్మాణానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్లచెరువు)** : నూతన సంవత్సర, డిసెంబర్ 31 వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు మేళ్లచెరువు ఎస్ఐ పి పరమేష్ పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేసి వారి వాహనాలను సీజ్‌చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆంక్షలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/చింతలపాలెం** : నూతన సంవత్సర, డిసెంబర్ 31 అర్ధరాత్రి వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సందీప్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 6 గంటల నుంచి వాహనాలు తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయకరమైన ప్రమాదం జరిగితే క్రిమినల్ కేసు నమోదు చేసి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని వెల్లడించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రైసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసివేసి వాహనం నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ప్రశంసల వెల్లువ

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని నాగులపాటి అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు డాక్టర్ షేక్ జెబునిస్సా సమర్పించిన పరిశోధన పత్రానికి ప్రశంసలు దక్కాయి. తమిళనాడులోని వెల్లూరులోని విఐటి యూనివర్సిటి నిర్వహించిన 44వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్‌లో 2014/24 కాలంలో తెలంగాణ ముస్లీం మైనార్టీ అభివృద్ధి విధానాలు అనే అంశంపై సమర్పించిన పత్రం విశేష ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్, దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కూతాది అర్జున్ రావు ఆమెను అభినందించారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/అర్వపల్లి** : తమ చిన్ననాటి మిత్రుడు మండలంలోని కుంచమర్తి గ్రామానికి చెందిన అలుగుబెల్లి జాన్ రెడ్డి అకాల మరణం చెందడంతో 199495 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన మిత్రులందరు మంగళవారం జాన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబీకులను పరామర్శించారు. ఆపదలో మీకు మేము అండగా ఉంటామంటూ రూ.15వేల ఆర్థిక సహాయం వారి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బరికె శ్రీనివాస్, పెసర సైదిరెడ్డి, వూర సంపత్ కుమార్, బింగి వెంకన్న, దావుల మల్లికార్జున్, ఖమ్మంపాటి జగన్ పాల్గొన్నారు.



## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :నల్లగొండ పట్టణంలోని వీటి కాలనీలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఏకాదశి సందర్భంగా వైకుంఠ ఏకాదశి దేవాలయం భక్తులతో తెల్లవారు జామునుంచే ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరి ఉన్నారు.ఈ ద్వారం గుండా భగవంతుని దర్శిస్తే ముక్కోటి దేవతల ఆశీస్సులు లభిస్తాయని భక్తుల విశ్వాసం.. భావన..ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభంలో వచ్చే పర్వం ఇది.. ఉత్తర ద్వారం మోక్షానికి మార్గం చూపుతుంది..భక్తుల నమ్మకం ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభ సమయాన మనం ఉత్తరాభిముఖులమై స్వామిని సేవించి కార్యసిద్ధిని సాధించి జ్ఞానం పొందుదాం అని పితృదేవతలు,ముక్కోటి దేవతల యొక్క ఆశీస్సులు పొందామని భక్తులు తెలిపారు. విష్ణు వైభవాన్ని కళ్ళారా ఉత్తర ద్వారము గుండా వెళ్ళి దర్శించుకుని భక్తులు పునీతులం అయ్యారని ఈ సందర్భంగా ఆలయం ప్రధాన అర్చకులు మహంకాళి పవన్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సుబ్రమణ్య శాస్త్ర, శ్రీ సాయి శర్మ,శ్రీ దివాకర్ శ ర్మ వారి సహాయకులతో కార్యక్రమాల అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమలో సంఘ పెద్దలు,కాలనీ వాసులు, పుర ప్రముఖులు,వివిధ పార్టీ నాయకులు,చుట్టు ప్రక్కల కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి యువ తరమే నవతరాన్ని నిర్మిస్తుంది




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : నేటి యువత దేశానికి భవిత, యువతరమే నవతరాన్ని నిర్మిస్తుందని యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ అన్నారు. యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ (ఓన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్) ఎన్జీవో ఆర్గనైజేషన్ 14వ సమావేశం మంగళవారం భువనగిరిలోని శ్రీ సాయి రాఘవేంద్ర వొకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న గొప్ప సంస్థ అన్నారు. మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చవేదిక యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ కొత్తగా ఆలోచించండి నవకల్పనలు సృష్టించండి కోరారు. మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు. యువత డ్రగ్స్‌పై ఆలోచనలు వద్దు మన అభివృద్ధి పథం ముద్దు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహేశ్వర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి సార్, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్ సార్, జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్‌పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్** : గొర్రెలకు వచ్చే సిజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, నట్టల నివారణకు ప్రభుత్వం అందించే మందులను రైతులు ఉపయోగించి గొర్రెలను సంరక్షించుకోవాలని నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ హైద్రాబాద్ సహయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూర్ మండలంలోని తేర్యాల, చామాపూర్‌లలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో మంజూరైన కొమిరె రవి, వల్లాల లక్ష్మి లకు మంజూరైన గోర్రెల యూనిట్లను పరిశీలించి లబ్ధిదారులకు తగిన సలహాలు ఇచ్చారు. అనంతరం వర్టూర్‌లో గొర్రెలు మేకలలో జరిగే నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమంను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పశువైద్యధికారి డాక్టర్ మోతిలాల్, మోటకొండూర్ మండల పశు వైద్యధికారి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ గిరి, సర్పంచ్ గట్టికొప్పుల సరిత మచ్చేందర్, ఉప సర్పంచ్ మోర శ్రీనివాస్ రెడ్డి, గొర్రెల సంఘం అధ్యక్షుడు చొట్ట ఎస్.కుమార్, మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, రైతులు నోముల మహేందర్, రావుల యాదయ్య, చిక్కిడి యాదయ్య, ఎంపల్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.

## మత్స్యగిరి గుట్ట ఘాట్ రోడ్ మరమ్మతులు



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల పరిధిలోని అరూర్ మత్స్యగిరి గుట్ట కాలనీలో మంగళవారం కాలనీవాసులు ఎన్నికల సమయంలో ఘాట్ రోడ్ మరమ్మత్తులు గుట్ట పైకి చేయించాలని అడిగారు. అదే ప్రకారం కొండపైకి ఘాట్ రోడ్డు వెంట చెట్లు మరియు రోడ్డుని మరమ్మత్తు జెసిబి దోజర్ల ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి తన సొంత నిధులు నుండి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాకటి పద్మ, గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, ఉప సర్పంచ్ గొడ్డేటి సత్యం, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, నాయకులు బందారు నరసింహారెడ్డి, కొప్పుల బాలరాజ్, కొడితల్ల కర్ణాకర్, అనంత చారి, ఆవుల స్వామి, కసిరబోయిన నరసింహ, ఎర్ర వెంకన్న, అర్జున్, శంకరయ్య, వేలిమినేటి రమేష్, యాదగిరి, మనీ, నవీన్, కృష్ణ, సాయి, మహిళలు రాములమ్మ, శోభ, కలమ్మ, లక్ష్మ మ్మ, వరమ్మ, గ్రామస్తులు తదితరులుతదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముక్కోటి ఏకాదశి

**ప్రజాపక్షం/గరిడేపల్లి** : మండలంలో ప్రజలు ముక్కోటి ఏకాదశి పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముక్కోటి ఏకాదశి కావడంతో మండలంలోని ప్రధాన దేవాలయాల్లో ఉత్తర ద్వారం నుంచి ఆలయంలోకి భక్తులను అనుమతించారు. గరిడేపల్లి, పొనుగోడు, కీతవారిగూడెం తదితర దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరిడేపల్లిలోని రామాలయంలో గోదాదేవి అమ్మవారికి మహిళా భక్తులు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఆలయ అర్చకులు సుదర్శన శ్రీనివాసాచార్యులు, రాజన్ ఆచార్యులు, పొనుగోడు దేవాలయ అర్చకులు నరసింహ ఆచార్యులతోపాటు, పొనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు పాల్గొన్నారు.

## వెంటనే రోడ్డు పనులు మొదలుపెట్టాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : గ్రామంలోని రోడ్డు సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అధికారం కోరారు. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుండి హై స్కూల్ వరకు వున్న డబుల్ రోడ్ వెడల్పు లేకపోవడం వల్ల గ్రామప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, పంచాయతీరాజ్ డిఈ మంగులాల్, ఏఈ సుధాకర్‌లకు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల వున్న మట్టి కుప్పలను చదును చేసి కరెంట్ స్థంబాలను పక్కకు జరపాలని, రోడ్డు వెడల్పు తక్కువగా వుండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే రోడ్డు పనులు మొదలుపెట్టాలని అన్నారు. గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, 4వ వార్డు మెంబర్ గద్దం సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**ప్రజాపక్షం/అర్వపల్లి** : పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల ప్రజలకు న్యూఇయర్ వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఈట సైదులు అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** 5 రోజుల పని దినాల పై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తుసుకోని అమలు చేయాలనీ యుఎఫ్ యు జిల్లా కన్వీనర్ కత్తుల ఈశ్వర్ కుమార్ డిమాండ్ చేశారు.బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని గడియారం సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ధర్నాను కొనసాగిస్తామని హెచ్చరించారు. యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంక్ యూనియన్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు సుమన్, శ్రామిక్, శ్రవణ్, రాజశేఖర్, రాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

**ప్రజాపక్షం/మర్రిగూడ:** కొత్త ఏడాది వేడుకల నేపథ్యంలో యువతకు మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి పలు సూచనలు చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు.మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులనే బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. మండలవ్యాప్తంగా పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని, వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. యువత వేడుకల పేరుతో భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచించారు.

## యూరియా యాప్‌పై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పైన రైతులకు డెమో ద్వారా అవగాహన కార్యక్రమం మర్రిగూడ రైతు వేదికలో సహాయ వ్యవసాయ సంచాలకులు మునుగోడు బి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.యూరియా కావాల్సిన రైతులు కచ్చితంగా ఈ యాప్ లో బుక్ చేసుకుని మాత్రమే సంబంధిత డీలర్ దగ్గరికి వెళ్లాలని సూచించడం జరిగింది అలాగే బుక్ చేసుకున్న రైతుకు తాను బుకింగ్ ఐడికి తో పాటు ఎప్పటి వరకు బస్తాలు తీసుకోవచ్చు అనేది సంక్షిప్తంగా మెసేజ్ ద్వారా తెలియపరచడం జరుగుతుంది. యాప్ లో ఏమైనా సందేహాలు ఉన్నచో వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సహస్ వ్యవసాయ విస్తరణ అధికారులు

## మాదక ద్రవ్యాలు పదార్థాలు అమ్మకూడదు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని పల్లివాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సభ నిర్వహించగా కంభంపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ వర్తక వ్యాపారులు మాదక ద్రవ్య పదార్థాలు అమ్మకూడదని, పొలందున్నే రైతులు, ట్రాక్టర్ డ్రైవర్లు ఫుల్ వీల్స్ వేసుకోని రహదారుల మీద వాహనం నడపవద్దని అన్నారు. అదేవిధంగా చికెన్ దుకాణాల వ్యాపారస్థులు వ్యర్థాలను డంపింగ్ యార్డులోనే పడవేయాలని లేకుంటే తగినచర్యలు తీసుకుంటామని, గ్రామం కోసం అందరు సహకరించాలన్నారు.

## జిల్లా ఎస్పీగా భాధ్యతలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ మంగళవారం భాధ్యతలు స్వీకరించారు. ఇన్ని రోజులు రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పాటు అయింది. ఈ మేరకు ఇప్పటి వరకు డీసీపీగా భాధ్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ ఎస్పీగా భాధ్యతలను స్వీకరించారు.

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా

**ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల చేసిన ఈసి**

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మున్సిపాలిటీలకు ఎలక్షన్ కమీషన్ పంపిన ఓటర్ల జాబితా షెడ్యూల్ దీనికి బలాన్నిస్తుంది. ఈసి విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం వివరాలీ విధంగా ఉన్నాయి. జనవరి 10వ తేది వరకు మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా ఆధారంగా విభజన చేయాలని, ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది. డిసెంబర్ 31 నాటికి వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల డేటా విభజన, వార్డుల వారిగా ఓటర్ల జాబితా రూపకల్పన, జనవరి 1 నాటికి ఓటర్ల జాబితా ప్రచురణ చేయాలన్నారు. జనవరి 5, 6 తేదీలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని, జనవరి 10వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని ఆదేశించారు. జనవరి 1 నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తాచు. ఈ జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే నోటీసు బోర్డు ద్వారా తెలియజేయవచ్చు. అన్ని సవరణల తర్వాత జనవరి 10న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ జాబితా ఆధారంగానే త్వరలో ఎన్నికల నిర్వహణ ఉండనున్నట్లు తెలుస్తుంది.

# సోలమన్‌రాజుకు నామినేట్ పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోనె సోలమన్‌రాజుకు నామినేట్ పదవి ఇవ్వాలని పాస్టర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ధీరావత్ హన్యానాయక్ కోరారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా క్రైస్తవ సమాజానికి సేవలందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న సోలమన్‌కు నామినేటెడ్ ఛైర్మన్ పదవి అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదే విషయమై సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సలహాదారుల వేంనరేందర్‌రెడ్డికి వినతిపత్రాలు అదించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించామన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని క్రైస్తవ సంఘాలు విజ్ఞప్తి చేశాయన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జనార్ధన్, డేవిడ్, జోసఫ్, దేవదానం, రమాబాయి, సుధారాణి, ఎస్తేర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూతం విమల స్మారక పురస్కారం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** భూతం విమల స్మారక పురస్కారం 2026 కోసం 202225 మధ్య సామాజిక స్పృహతో రాసిన కథా సంపుటాలను ఆహ్వానిస్తున్నాం. ఎంపి కైన సంపుటికి రూ.5116 పారితోషికంతో జనవరి26,2026న భూతం విమల రెండవ వర్ధంతిన నల్లగొండలో బహుమతి ప్రధానం.రచయితలు జనవరి10లోపు తమ కథల సంపుటాలు మూడు ప్రతులను చిరునామా:ఇం.నెం.411117/1, చైతన్యపురి కాలనీ రోడ్ నెంబర్ 2,జి.వి.గూడెం రోడ్డు,నల్లగొండ508001,సెల్ ,నెంబర్78930330775 పంపిచాలని ప్రముఖ కవి భూతం ముత్యాలు కొరారు.

## ఇంటి పన్నులు వందశాతం పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేటలో మంగళవారం డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులతో పారిశుధ్య పనులు, ఇంటి పన్నుల వసూలుపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, ఇంటి పన్నుల వసూలు వందశాతం పూర్తి చేసి చేయాలని, సర్పంచ్‌ల సహకారంతో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రావూఫ్‌అలీ, ఏపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రాగ్యానాయక్ వర్ధంతి

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మాజీ ఎంఎల్ఏ స్వర్గీయ ధీరావత్ రాగ్యానాయక్ వర్ధంతి సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రాగ్యానాయక్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ జెడ్పీటిసి అరుణసురేష్‌గౌడ్, హరికృష్ణ, సర్పంచ్‌లు రాంసింగ్, విజయ్, నాయకులు కరుణాకర్, బాలు, లచ్చిరాం పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని చీమల గడ్డకు చెందిన రామోజు రామ్ చరణ్ చారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.సోమవారం ఆయన మృతదేహానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిదైద రవీందర్ పూలమాలవేసినివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాలకు 5వేలు ఆర్థిక సాయంఅందజేసిఅంతిమయాత్రలోపాల్గొన్నారు.





## టిఎస్‌పిటిఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్య వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. టిఎస్‌పిటిఏ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం బిఎడ్ కాలేజ్ ఆవరణలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. పాఠశాలల బలోపేతంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిబిసి సెక్రెటరీ కొమ్ము శ్రీనివాస్,ఏఎంఓ రామచంద్రనాయక్,పరీక్షల విభాగం కమిషనర్ ఫరీద్,టిఎస్‌పిటిఏ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ గఫూర్,ప్రధాన కార్యదర్శి షాహిన్ తయ్యబ్,అదనపు ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి రాములు,ఉపాధ్యాయులు, జుబెర్, హుస్సేముద్దీన్, బషారత్ అలీ భాకర్, సుజాతుల్లా బియబాని తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకారం



**ప్రజాపక్షం/ హాలియా:** మున్సిపాలిటీ కేంద్రమైన హాలియాలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అందరూ సహకరించాలని హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ కోరారు. ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా ఏర్పాటుచేసిన కొన్ని బోర్డులను తొలగించే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఫుట్ పాత్ పై ఏర్పాటుచేసిన కొన్ని బోర్డులు, తోపుడుబండ్ల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. వీరి వలన మరికొందరు చిరు వ్యాపారులు రహదారిపైనే చేస్తుండడం వాహనదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందువలన ఎవరికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే వీటిని తొలగిస్తున్నట్లు చెప్పారు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ కొందరు వ్యాపారులు బండ్లు ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఇది గుర్తించి వ్యాపారులు స్వచ్ఛందంగా ప్రమాదాల నివారణకు సహకరించి వాటిని తొలగించాలని వ్యాపారులను ఎస్ఐ కోరారు.

## క్రీడాకారులకు తోడ్పాటు అందిస్తాం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** మండలంలోని వంగపల్లిలో మంగళవారం కేసరి యూత్ అసోసియేషన్ అద్యన్యంలో బెండ్ల సూర్యకళా రాములు స్మారకార్థం టెన్నిస్ క్రికెట్ బాల్ (నాలుగ జిల్లాల స్థాయి) క్రీడోత్సవాలలో క్రీడలను ప్రారంభించి ఆమె మాట్లాడారు. తగిన ప్రోత్సాహాన్ని అందించి క్రీడల్లో గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుతామన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కేసరి యూత్ కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య, ఉప సర్పంచ్ చిన్నం మల్లయ్య, వార్డు మెంబర్ గోపి, రాజీవ్, చిన్నం మల్లేష్, కాల్నె వినోద్, గుర్రం శంకర్, ప్రకాశ్, సంజీవ, నర్సింగ్ రావ్, మంగళగిరి నరేశ్, కానుగ, సాయిరాం, మామిడాలు అనిల్ కొనుస్ ప్రవీన్, టోటి పాముల సాయి, విక్కి, విజయ్, బాస్కర్, మికాంట్ బబ్బి, మని తదితరులు పాల్గొన్నారు.

